# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- **బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికి వివరించాలి**
- **చిట్టెం చాణిక్యారెడ్డి**
- **మక్తల్, అమరచింతలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**




మాగనూర్ మండలం నేరడగం దొడ్డిలో రైతు కూలీలతో మాట్లాడుతున్న చిట్టెం చాణిక్యా రెడ్డి

మాగనూర్, నవంబర్ 2: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కుమారుడు చిట్టెం చాణిక్యారెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి అధ్వర్యంలో మం డలంలోని వర్కూర్, నేరడగం, నేరడగం దొడ్డి గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెరడగం దొడ్డి గ్రామ సమీపంలోని పొలాల్లో పని చేస్తున్న రైతు కూలీలను కలిసి సీఎం కేసీఆర్ 9 ఏండ్లలో చేసిన అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి వివరించి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంలో అమలౌతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఓట్ల కోసం మాయ మాటలు చెప్పే మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని ఇంటింటికీ చేరవేస్తూ చిట్టెం రామ్మన్న గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, మాగనూర్ ఉమ్మడి మండల ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ గౌడ్, సర్పంచులు , రైతు బంధు సమితి సభ్యులు మధుసూదన్ రెడ్డి, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని గుర్తించి ఓటేయ్యాలి

అమరచింత, నవంబర్ 2: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి గుర్తించి కారుగుర్తుకు ఓటేయాలని జెడ్పీటీసీ మార్క సరోజ, పాంరెడ్డిపల్లి సర్పంచ్ బండి పావని, బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య కోరారు. గురువారం మండలంలోని పాంరెడ్డిపల్లి గ్రామంలో వారు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, ఉప్పసర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మక్తల్‌లో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్

### ఇంటింటి ప్రచారం

మక్తల్ అర్బన్, నవంబర్ 2: పట్టణంలోని వివిధ వార్డుల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర్సింహాగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు గ్యారెంటీలు అమలే కావడం లేదని ఇక్కడ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధిని చూసి కర్ణాటక రాష్ట్రం రాయిచూర్ వాసులు తమను తెలంగాణలో కలపాలని అంటున్నారన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు బహిరంగ సభల్లో అంటున్నారని అలాంటి వారు ఆరు గ్యారెంటీలను ప్రకటించడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్వేతావిష్ణువర్దన్ రెడ్డి, మొగులప్ప, జగ్గలి రాములు, బీఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ మజర్, మహిళా విభాగం టౌన్ అధ్యక్షురాలు రాధిక, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరచింత మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మక్తల్ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- **అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్**

మక్తల్‌టౌన్, నవంబర్ 2: ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. గురువారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమౌతుందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ దాఖాలు చేసేందుకు అభ్యర్థులు గుంపులు గుం పులుగా రాకూడదన్నారు. నామినేషన్ దాఖాలు చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందన్నారు. కార్యకర్తలు బారికేడ్ల అవతలే ఉండాలన్నారు. నామినేషన్ దాఖాలు సమయంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని సీఐ రామ్‌లాల్, ఎస్సై పర్వతాలును ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఉదయం 11గం.ల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ల ప్రక్రియను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సువర్ణారాజ్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

అమరచింత, నవంబర్ 2: మండలంలోని నాగల్‌కడ్మూర్ శివారులో, మాస్తీపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఎస్సై జగన్‌మోహన్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్ ఇన్నోవా వాహనంలో అమరచింత మీదుగా ఆత్మకూర్‌కు వెళ్తుండగా సింగంపేట బస్ స్టేజీ వద్ద ఎస్సై జగన్‌మోహన్ తమ సిబ్బందితో ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనంలో ప్రచార సామాగ్రి, నగదు లభించలేదు. తనిఖీలో ఈసీ అధికారులు అంజనేయులు, పోలీసు సిబ్బంది షేక్‌వల్లి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

### రూ.1.40లక్షల పట్టివేత

మాగనూర్, నవంబర్ 2: ఎస్సై మల్లేశ్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రాయిచూర్ నుంచి మద్రమాండ్‌కు వెళ్తున్న వాహనంలో రూ. 1లక్ష 40వేల పట్టుబడినట్లు తెలిపారు.

### కృష్ణలో...

కృష్ణ, నవంబర్ 2 : మండలంలోని తెలంగాణ-కర్ణాటక బార్డర్ చెక్‌పోస్ట్ చేగుంట దగ్గర ఎసై విజయ్‌బాస్కర్ అద్వర్యంలో ఎస్ఎస్‌బి బృందాలతో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ఆదారాలు లేకుండా వ్యక్తి కర్ణాటక నుంచి ఇనోవా కారులో రూ.2,47479రాయచూర్ జిల్లా నుంచి నీలకంఠరావు గురిమిట్కల్‌కు కారులో తరిలిస్తున్న డబ్బు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎసై విజయ్‌బాస్కర్ తెలిపారు. ఇట్టి డబ్బును నారయణపేట గ్రీవెన్స్ కమిటికి పంపినట్లు ఎసై విజయ్‌కుమార్‌తెలిపారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది, ఎస్ఎస్‌బి ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

### జడ్చర్లలో...

జడ్చర్ల, నవంబర్ 2: జడ్చర్ల పట్టణంలోని రంగారావు తోట ప్రాంతంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేయగా కాంగ్రెస్ నాయకుడు వంశీ రెడ్డి చెందిన కారులు రూ.9లక్షలు పట్టుకున్నట్లు సీఐ రమేశ్ బాబు తెలిపారు.